# NATIONAL SERVICE SCHEME

# ANNUAL REPORT

# 2019-20

VELAGAPUDI RAMAKRISHNA

**SIDDHARTHA ENGINEERING COLLEGE**

(Autonomous)

Kanuru, Vijayawada, Andhra Pradesh – 520007

## List of NSS Regular Activities Conducted in 2019-20 Academic Year

| S.No | Activity Name | Date | Attendees/ Target Beneficiary | Assets Created |
|---|---|---|---|---|
| 1 | International Yoga Day | 21-06-2019 | VRSEC Staff and Students | Total number of hours worked: 300 |
| 2 | Swachh Bharat | 13-07-2019 | VRSEC Students | Total number of hours worked: 50 |
| 3 | Digital Literacy in association with Learning Links Foundation | 18-07-2019 | VRSEC Staff and Students | Total number of hours worked: 600 |
| 4 | Awareness Rally on 'Environment Protection' | 19-07-2019 | VRSEC | Total number of hours worked: 150 |
| 5 | Awareness Program on 'Plastic Usage' | 19-07-2019 | ZPHS, Patamata | Total number of hours worked: 30 |
| 6 | Donation of Provisions | 21-07-2019 | Vanukuru | Rs. 5000.00 |
| 7 | Income Tax Day | 24-07-2019 | VRSEC Staff and Students | --- |
| 8 | Sanitary Napkins Distribution and Awareness Program | 25-07-2019 | BSRK MHS, Mogalrajpuram | Rs. 4000.00 |
| 9 | Awareness Program on 'Water harvesting' | 29-07-2019 | Mega Estates, Pappulamill centre | Total number of hours worked: 50 |
| 10 | Free Medical Camp | 31-07-2019 | VRSEC Staff and Students | Rs. 30,000.00 |
| 11 | Donation to Cancer patient | 02-08-2019 | Santhi Priya | Rs. 26700.00 |
| 12 | Donation of books | 08-08-2019 | S.V.B. High School, Benz Circle | Rs. 5000.00 |
| 13 | Swachh Bharat | 10-08-2019 | VRSEC Students | Total number of hours worked: 50 |
| 14 | Donation of Provisions | 12-08-2019 | Orphanage Home, Ibrahimpatnam | Rs. 15,000.00 |
| 15 | Awareness rally on the occasion of 'World Organ donation day' | 13-08-2019 | VRSEC to Kamaiahthopu | Total number of hours worked: 150 |
| 16 | Raksha Bhandan | 15-08-2019 | Apple Swachhanda Seva Samsta, Gunadala | Total number of hours worked:10 |
| 17 | Independence day | 15-08-2019 | Orphanage Home, Krishna Lanka | Rs. 1,000.00 |
| 18 | Donated blankets, Clothes etc., | 21-08-2019 | Vedadri People | Rs. 25,000.00 |
| 19 | Carrier guidance program | 21-08-2019 | ZPHS, Tadigadapa | |
| 20 | Krishnaastami | 23-08-2019 | Old age home, Kanuru | Rs. 1,000.00 |
| 21 | Orphanage home visit | 23-08-2019 | Gunadala | Rs. 5,000.00 |
| 22 | Books donation | 24-08-2019 | BSRK MH School, Mogalrajpuram | Rs. 15,000.00 |
| 23 | Sahaya Foundation | 25-08-2019 | Nandigama Villagers | Total number of hours worked:160 |
| 24 | Mother Theresa's Birthday | 26-08-2019 | Krishna Lanka | Rs. 5000.00 |
| 25 | Books distribution | 29-08-2019 | ZPH School, Tadigadapa | Rs. 15,000.00 |
| 26 | Fit India Movement | 29-08-2019 | VRSEC Staff and | Rs. 2000.00 |

| | | | | |
|---|---|---|---|---|
| | | | Students | |
| 27 | Clay Vinayaka Ideal Distribution and Rally | 31-08-2019 | VRSEC Staff and Students | Total number of hours worked:100 |
| 28 | Teacher's day Celebrations | 05-09-2019 | VRSEC Staff | --- |
| 29 | Donation | 09-09-2019 | Yenamalakuduru | Rs. 5,500.00 for medical expenses |
| 30 | World Literacy Day | 09-09-2019 | SKCV Children's trust, Gandhi Nagar | Rs. 3000.00 |
| 31 | Donation of provisions | 18-09-2019 | Vasavi old age home, Gosala | Rs. 2500.00 |
| 32 | Awareness Program on Bone Marrow | 19-09-2019 | VRSEC Staff and Students | Honorarium for expert Rs. 5000.00 |
| 33 | Geometry boxes distribution | 21-09-2019 | ZPHS, Patamata lanka | Rs. 7000.00 |
| 34 | Carrier guidance and Self-defense program | 21-09-2019 | BSRKMH | Total number of hours worked: 20 |
| 35 | NSS Foundation day Celebrations | 24-09-2019 | VRSEC Students | Total number of hours worked: 150 Prizes Cost: Rs. 2000.00 |
| 36 | Swachh Bharat | 29-09-2019 | VRSEC Students | Total number of hours worked: 50 |
| 37 | Sadbhavana Rally | 01-10-2019 | VRSEC Staff and Students | Total number of hours worked:100 |
| 38 | Flag Run | 02-10-2019 | VRSEC Students | Total number of hours worked:300 |
| 39 | Awareness on Plastic | 10-09-2019 | ZPH School, Tadigadapa | Total number of hours worked:10 |
| 40 | Books distribution | 12-10-2019 | Vasavya Mahila Mandale, Benz circle | Rs. 5000.00 |
| 41 | Quiz Competition on the occasion of Abdul Kalam Jayanthi | 15-10-2019 | ZPH School, Tadigadapa | Prizes Cost Rs. 1000.00 |
| 42 | Books distribution and Hand wash day Celebrations | 15-10-2019 | ZPH School, Kanuru | Rs. 7500.00 |
| 43 | International food day | 16-10-2019 | Adarana Mahila Mandali, Vanukuru | Donated groceries of Worth Rs. 3000.00 |
| 44 | Participated in 3k Walk on the occasion of National Brest Cancer Awareness Month. | 20-10-2019 | VRSEC Staff and Students | Total number of hours worked: 300 |
| 45 | One Tree – One Plant program | 26-10-2019 | Sri Rama Vidyaniketan, Kanuru | Total number of hours worked: 50 Amount Spent Rs. 3000.00 |
| 46 | Rashtriya Ekta Diwas (National Unity Day) - 2019 | 31-10-2019 | VRSEC Staff and Students | Total number of hours worked: 200 |
| 47 | Vigilance Awareness Week – Interactive Session | 01-11-2019 | VRSEC Staff and Students | Total number of hours worked: 300 |
| 48 | Tree Plantation (1 Student-1 | 10-11-2019 | Chinaogirala | Total number of |

| | | | | |
|---|---|---|---|---|
| | Plant) | | | hours worked: 100 Amount Spent Rs. 4000.00 |
| 49 | Plastic waste-free Campaign | 12-11-2019 | Chinaogirala | Total number of hours worked: 100 Amount Spent Rs. 2000.00 |
| 50 | National Integration Day | 19-11-2019 | VRSEC Staff and Students | Total number of hours worked: 300 Honorarium for expert Rs. 5000.00 |
| 51 | Constitution Day | 26-11-2019 | VRSEC Staff and Students | Total number of hours worked: 300 Honorarium for expert Rs. 5000.00 |
| 52 | Aids Day Awareness Rally | 01-12-2019 | VRSEC Staff and Students | Total number of hours worked: 300 |
| 53 | Dental Checkup and Distribution of Pastes and Brushes | 03-12-2019 | ZPH School, Tadigadapa | Total number of hours worked: 100 Amount Spent Rs. 3000.00 |
| 54 | National Energy Savings day | 14-12-2019 | VRSEC Staff and Students | Total number of hours worked: 400 |
| 55 | Potti Sreeramulu Jayanthi | 15-12-2019 | VRSEC Staff and Students | Total number of hours worked: 50 |
| 56 | Blankets and Food distribution | 31-12-2019 | Poor People on footpaths at Benz Circle, Bus Stand and Railway Station | Total number of hours worked: 60 Amount Spent Rs. 10,000.00 |
| 57 | Awareness Program on RTI Act | 04-01-2020 | VRSEC Students | Honorarium for expert Rs. 5000.00 |
| 58 | Sanitary Napkins Distribution and Awareness Program | 07-01-2020 | ZPH School, Patamata | Total number of hours worked: 60 Amount Spent Rs. 5,000.00 |
| 59 | Tree Plantation | 10-01-2020 | VRSEC | Total number of hours worked: 100 Amount Spent Rs. 10,000.00 |
| 60 | Rangoli Competitions | 11-01-2020 | VRSEC Staff and Students | Prizes Cost Rs. 1500.00 |
| 61 | National Youth Day | 12-01-2020 | VRSEC Students | Total number of hours worked: 50 |
| 62 | National Girls Child Day | 24-01-2020 | ZPH Kanuru | Total number of hours worked: 10 |
| 63 | National Voters Day | 25-01-2020 | VRSEC & Kanuru | Total number of hours worked: 50 |
| 64 | Republic Day | 26-01-2020 | VRSEC Staff and Students | Total number of hours worked: 50 |
| 65 | Drug-de addiction | 29-01-2020 | NSS Volunteers | Total number of |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | hours spend: 84 |
| 66 | Swachh Bharat | 02-02-2020 | VRSEC Students | Total number of hours spend: 12 |
| 67 | World Cancer Day | 04-02-2020 | IGMS, Vijayawada | Total number of hours spend: 320 |
| 68 | Donation of Sports goods | 12-02-2020 | Metro Politian Mission Children Home, Madalavarigudem | Amount Spent: 5000.00 |
| 69 | Guinness Record Program | 15-02-2020 | Loyola College, Vijayawada | Total number of hours spend: 1400 |
| 70 | Swachh Bharat | 16-02-2020 | Anjaneya Temple, Ganguru | Total number of hours spend: 240 |
| 71 | Sivaratri festival | $20^{th}$ and $21^{st}$ Feb'20 | Yenamalakuduru | Total number of hours spend: 500 |
| 72 | Awareness on plastic and distribution of cloth bags | 22-02-2020 | Kanuru people | Amount spent: 2000.00 |
| 73 | Awareness on plastic and distribution of cloth bags | 28-02-2020 | Kasaranenivaripalem | Amount spent: 9600.00 |
| 74 | National Science day | 28-02-2020 | ZPH School, Kanuru | Total number of hours spend: 20 |
| 75 | Women's day celebrations-Blood grouping | 07-03-2020 | VRSEC Staff and Students | 600 Students * 30.00 per each =Rs. 18,000.00 |
| 76 | Awareness on Digital Transactions | 09-03-2020 | Kanuru | Total number of hours spend: 20 |

01

Event: International Yoga Day  Date: 21-06-2019

No. of Students: 100  No. of Faculty: 10

Location: VRSEC Auditorium








# ఘనంగా యోగా దినోత్సవం

కంకిపాడు : మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈడుపుగల్లు జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్‌ఎం ప్రభాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. కంకిపాడు జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో హెచ్‌ఎం తులసీరాణి, కంకిపాడు ఈవో సాంబశివరావు పాల్గొన్నారు. నెప్పల్లి ఎంపీపీ ఆదర్శ పాఠశాలలో హెచ్‌ఎం తోట లక్ష్మి, యోగా శిక్షకులు మండవ శ్రీనివాస్ విద్యార్థులకు యోగాలో మెళకువలు, ప్రయోజనాలు నేర్పించారు. యోగాసనాలు వేసి వాటి ద్వారా కలిగే ఆరోగ్య పరిరక్షణ అంశాలను వివరించారు. ఈడుపుగల్లు నలంద విద్యానికేతన్‌లో విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు అందరిని అలరించాయి. సచ్చిదానంద స్వామీజీ యోగా గురువు టీ రాజు, విజయ్ కుమార్‌ల పర్యవేక్షణలో విద్యార్థులు సూర్యనమస్కారాలు, పలు రకాల యోగాసనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మలత



ఈడుపుగల్లు జెడ్పీ పాఠశాలలో యోగా చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మాట్లాడుతూ ఆరోగ్యానికి, శారీరక దారుఢ్యానికి, మానసిక ప్రశాంతతకు యోగా ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పెనమలూరులో**

స్థానిక మండలంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు యోగా చేశారు. విద్యార్థులు



కానూరు సిద్ధార్థలో యోగా చేస్తున్న విద్యార్థులు

పలు రకాల ఆసనాలు వేశారు. యోగాడే సందర్భంగా తాడిగడప అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, కిషోరబాలికలు, చిన్నారులు యోగా చేశారు. యోగ చేయడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు.

**కానూరులో**

కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో యోగాడే ఘనంగా నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎవి.రత్నప్రసాద్ యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి రామచంద్ర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కొల్లా నరేంద్ర, ఏవో సాయిబాబు తదితరులు పాల్గొన్నారు. పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రిన్సిపాల్ శివాజీబాబు యోగాడే నిర్వహించారు.యోగాలో 170 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కేసీపీ సిద్ధార్థ స్కూల్‌లో కన్వీనర్ వీరపనేని శశికళ యోగాడేను నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో యోగా చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీహరి పాల్గొన్నారు.

**పోరంకిలో**

పోరంకి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర యోగా కేంద్రం, సమరత ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగాడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ శ్రీరామ్, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, ప్రమీళారాణి తదితరులు పాల్గొన్నారు.

**గంగూరులో**

గంగూరు ధనేకుల ఇంజనీరింగ్ కాలేజీలో యోగాడే ఘనంగా నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కడియాలవి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు యోగా చేశారు. ఈ కార్యక్రమంలో డి.ప్రసూన, బి.ప్రభాకరరావు పాల్గొన్నారు.

సాక్షి Sat, 22 June 2019
https://epaper.sakshi.com/c/41529315

**Objective:**

The main objective behind this observation is to make this ancient practice popular among the present generation of people who are unaware of its benefits. Adopting this practice is believed to provide significant relief from physical ailments and mental tension which plagues our day to day life.

- International Yoga Day aims to develop the habit of meditation among youngsters so that they can enjoy more peace of mind and self-awareness, which is essential for a stress-free existence.
- Yoga helps to keep the internal organs in the body to function properly by increasing the oxygen and blood flow. Proper oxygen and blood supply to all the vital organs helps to diminish the occurrence of major diseases related to the heart, lungs, kidneys and other vital organs.
- World Yoga Day aims to educate people about the various means of overcoming stress naturally without resorting to any artificial medicine.

**Outcome**

People from different communities brought together through the practice of yoga, so that they can eliminate all types of negativity from their lives and gain control over their emotions as well as health ailments which often acts as the major hindrance in our path of self-development.

- Yoga practitioners believe that when a person connects with Mother Nature with both his mind and soul, he achieves a greater level of consciousness which helps him to be at peace with his surroundings. This level of consciousness would invariably lead to world peace as more and more people starts practicing Yoga.
- Practicing yoga would lead to stronger bonds between people from different background, irrespective of caste, religion or language barriers. It would help to promote the feeling of communal harmony and create a conjugal atmosphere for global peace.
- People are able to have a correct opinion about this form of well-being, which is not only easy to practice but is also extremely effective on a long term basis.
-

02 Event: Swachh Bharat | Date: 13-07-2019
No. of Students: 15 | No. of Faculty: 02
Location: VRSEC Girls Hostel





# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

కానూరు(పెనమలూరు): ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్ర చెప్పారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శనివారం కాలేజీ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు కాలేజీలో లేడీస హాస్టల్ వద్ద ఉన్న పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించారు.

పిచ్చి గడ్డి తొలగిస్తున్న విద్యార్థినులు

సాక్షి Sun, 14 July 2019
https://epaper.sakshi.com/c/41382069

**Objective**

The campaign of clean India movement is the biggest step taken ever as a cleanliness drive till date. To remove the system of manual scavenging.
To make people aware of healthy sanitation practices by bringing behavioral changes in people.
To completely start the scientific processing, disposals reuse and recycling the Municipal Solid Waste.

**Outcome**

Student participation in cleaning Ladies hostel surroundings at VRSEC.

03

Event: Digital Literacy
Date: 18-07-2019
No. of Students: 240
No. of Faculty: 10
Location: VRSEC








# ఆదాయ మార్గాలపై అవగాహన ఉండాలి

కానూరు (పెనమలూరు రూరల్), జూలై 18: ఆదాయ మార్గాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని న్యూఢిల్లీకి చెందిన లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ వలంటీరు రోహిణి అన్నారు. గురువారం వీఆర్ సిద్ధార్థ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాదుగిన్నీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. రోహిణి మాట్లాడుతూ ఫైనాన్స్ లిటరసీ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఖర్చుల నియంత్రణ, పొదుపు మార్గాలు, బ్యాంకు రుణ పథకాలను వివరించారు. సుకన్య సమృద్ధి, జనధన్ యోజన వినియోగించుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఏ.వి. రత్నప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ వలంటీర్ రోహిణి

ఆంధ్రజ్యోతి Fri, 19 July 2019
https://epaper.andhrajyothy.com/c/41540328

**Objective**
Digital Literacy is about being able to make sense of digital media.
One is --jadu gini -- money saving

**Outcome**
Meaningful and sustainable use of various digital media for saving can improve an individual's potential to contribute to an authentic community.
Better economic condition of the youth is the symbol of healthy nation.
Can also contribute to lower the crime rate in the society.

04

Event: Awareness rally on 'Environment Protection' Date: 19-07-2019

No. of Students: 60 No. of Faculty: 06

Location: VRSEC



**Volunteers and Dr.A. Ratnakar, I/IV B.Tch Incharge with Old books collected from students**



ఈనాడు
epaper.eenadu.net

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి



పర్యావరణ పరిరక్షణ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

**కానూరు, న్యూస్‌టుడే :** పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వీఆర్‌సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రత్నప్రసాదు అన్నారు. శుక్రవారం ఉదయం ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వాన నీటిని నిల్వ చేయడం, ఇంకుడు గుంతలను వినియోగించటం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించటం, మొక్కలు నాటడం తదితర కార్యక్రమాల ద్వారా పర్యావరణాన్ని రక్షించవచ్చని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ బాధ్యులు కొల్లానరేంద్ర, చాగర్లమూడి కవిత, మౌనిక, శ్రీలక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

Date : 20/07/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 01

**Objective**

In support to take part -- Environmental awareness day, run by the United Nations (1972) is to raise awareness of the environment and specific environmental issues. 143 countries take part in World Environment Day, and the day focuses on environmental concerns ranging from pollution to global warming and sustainable food production to protection of wildlife. This year 2019, the focus is ‘Beat Plastic Pollution’. Each year a country or Nation hosts WED, and this year 2019, India is the host.

**Outcome**

Students took part very actively in various activities to raise awareness on collection of old notebooks for recycling into stationary.

Awareness among students by taking part in rally displaying placards inside campus.

05

Event: Awareness Program on 'Plastic' | Date: 19-07-2019
No. of Students: 200 | No. of Faculty: 01
Location: ZPHS, Patamata



## ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

పటమట, జూలై 19: ప్లాస్టిక్ వాడకం అనర్థాలకు దారి తీస్తుందని వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల వలంటీర్లు తెలిపారు. శుక్రవారం పటమట హైస్కూల్ విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకంపై వారు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకంతో ఆరోగ్యానికి, పర్యావరణానికి కలిగే నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ప్లాస్టిక్ సంచులు, ప్లేట్లు, గ్లాసుల వాడకాన్ని పూర్తిగా మానేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర, వలంటీర్లు ప్రియాంక, గౌరీనాగ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

**Objective**
Commemorating Environmental awareness day, the focus this year is 'Beat Plastic Pollution' and this year India is the host.

**Outcome**
Students took part very actively in various activities to raise awareness on bad impacts of plastics at Padamata Z.P.High School through visual media. To make a greater impact on school children to reduce usage of plastics at home.

06 Event: Orphanage Visit Date: 21-07-2019
No. of Students: 15 No. of Faculty: 02
Location: Vanukuru






## వృద్ధులకు ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల చేయూత

వణుకూరు (పెనమలూరు): వణుకూరులో వృద్ధులకు ఇంజనీరింగ్ చదువుతున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు సాయం అందించారు. గ్రామంలో ఉన్న ఆదరణ వృద్ధుల ఆశ్రమంలో వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు బియ్యం, ఇతర ఆహార పదార్థాలు అందజేశారు. వృద్ధుల సమస్యలు తెలుసుకుని వారితో కలసి సమయం గడిపారు. ఆదరణ కోల్పోయిన వృద్ధులను సమాజంలో ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సివిల్ విభాగం ఆచార్యులు నారాయణ, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Mon, 22 July 2019
https://epaper.sakshi.com/c/

**Objective**
To know our surrounding how people live
To take part in helping old age needs.

**Outcome**
After visiting the orphanage students started appreciating the little things in life -- after seeing people who don't have them.
To overcome insignificant and immaterial things and start to appreciate the bigger picture of life.

07 Event: Pledge on the occasion of 159th Income Tax day    Date: 24-07-2019
No. of Students: 100    No. of Faculty: 06
Location: VRSEC






ఈనాడు
epaper.eenadu.net

# సకాలంలో పన్నులు చెల్లించాలి

కానూరు, న్యూస్‌టుడే : సకాలంలో ఆదాయపన్ను శాఖకు పన్ను చెల్లించాలని ఆ శాఖ అధికారి ప్రభాకర్ అన్నారు. బుధవారం వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదాయపన్ను శాఖ 159వ ఇన్‌కమ్ ట్యాక్స్ డే సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌరులు పన్ను ఎగవేయకూడదన్నారు. ఈ అంశాలను అక్కడున్న అధ్యాపకులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో విజయసాయి, ఎన్ఎస్ఎస్ బాధ్యులు నరేంద్ర, ఆదాయపన్ను శాఖ అధికారులు సందీప్, సంతోష్, ఇతరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఆదాయపన్ను శాఖ అధికారులు, అధ్యాపకులు

Date : 25/07/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 01

**Objective**

To take part in support the CBDT (Central Board of Direct Taxes) launch a country-wide taxpayer e-assistance campaign on the occasion of 159th Income Tax Day.

The taxman to hold camps to help taxpayers in e-filing of their returns

**Outcome**

Celebrated the day by honoring those assesses who file their taxes diligently.

This “hand-holding" will enable them understand the recent changes in the forms, laws and utilities (softwares) of the direct taxes regime, a policy plan accessed.

08

Event: Sanitary Napkins Distribution and Awareness Program Date: 25-07-2019

No. of Students: 180 No. of Faculty: 02

Location: BSRK MHS, Mogalrajpuram








ఆరోగ్య సమస్యలపై అవగాహన ఉండాలి

విద్యార్థినులకు శానిటరీ నాప్‌కిన్స్ అందజేస్తున్న డాక్టర్ చాగర్లమూడి కవిత

**మొగల్రాజపురం, జూలై 25:** నెలనెలా ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై బాలికలు అవగాహన కలిగి ఉండాలని వీఆర్ ఇంజరింగ్ కళాశాల ఎకో క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చాగర్లమూడి కవిత పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు గురువారం స్థానిక బీఎస్ఆర్‌కే పాఠశాల విద్యార్థినులకు శానిటరీ నాప్‌కిన్స్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపయోగించిన నాప్‌కిన్స్‌ను కవర్‌లో ఉంచి డంపర్ బిన్‌లలో వేయాలని సూచించారు. అనంతరం కళాశాల ఐటీ విభాగం ఎన్ఎస్ఎస్ సాయంతో బాలికలకు ఉచితంగా శానిటరీ నాప్‌కిన్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ఉమెన్స్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బేబీరాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నరేంద్ర, ప్రధానోపాధ్యాయుడు నాగరాజు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 26 July 2019
https://epaper.andhrajyothy.com/c/41787318

## Objective

A study by Rutgers has revealed that 89 per cent Indian women use cloth, 2 per cent use cotton wool, 7 per cent sanitary pads and 2 per cent ash during menstruation.

Among those who used cloth, 60 per cent changed it only once a day. These practices could explain why 14 per cent of girls reported menstrual infections. Those who are poor use rags, ash, or husk. Lack of menstrual hygiene results in diseases such as urinary/reproductive tract infections as well as bacterial vaginosis which is the proliferation of bacteria in the vagina.

## Outcome

Menstrual hygiene drive increases sanitary napkin use.

09

Event: Awareness Program on 'Water Harvesting' Date: 29-07-2019

No. of Students: 20 No. of Faculty: 03

Location: Mega Estates, Pappulamill centre, Vijayawada






# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'జల సంరక్షణ'

పటమట : నీటిని పొదుపు చేయడం, వర్షపునీటిని నిల్వ ఉంచడం, చెరువుల్లో పూడికతీత, నీటింకుంటలను, ట్యూమర్లను శుభ్రం చేయడం, పునర్వినియోగం, పాత బోర్లను రీచార్జి చేయడం, వాటర్ షెడ్లను అభివృద్ధి చేసి అధికంగా మొక్కలను పెంచడం వల్ల నీటి కొరతను అధిగమించవచ్చని వీఆర్ సిద్ధార్థ ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ కె. నరేంద్ర తెలిపారు. నీటి పొదుపుపై సోమవారం పటమట 10వ డివిజన్‌లోని పప్పులమిల్లు వల్ల ఓ అపార్టుమెంట్‌లో తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో పాత బోరును ఎలా రీచార్జ్ చేయవచ్చో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీటి ఎద్దడి సమస్య ఉన్నప్రాంతాల్లో సమర్థనీటి నిర్వాహణపై అవగాహన కల్పించేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జలశక్తి–అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ కార్యక్రమంలో జూలై 1 నుంచి నవంబర్ 30వ తేదీ వరకు రెండు విడతల్లో జరగనుందని, మొదటివిడత అన్ని రాష్ట్రాల్లో సెప్టెంబర్ 15వ తేదీ వరకు, రెండో విడత ఆంధ్రా, కర్ణాటక, పుదుచ్చేరి, తమిళనాడులో అక్టోబర్ 01 నుంచి నవంబర్ 30 తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. కళాశాల సివిల్ విభాగం అధ్యాపకులు యూవి. నారాయణ మాట్లడుతూ ప్రజలందరూ ఇంటి ఆవరణలో తప్పని సరిగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానికులు సుబ్రమణ్యేశ్వరరావు, మురళీకృష్ణ, కేఎస్ఆర్ ప్రసాద్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.




పాతబోరుకు వాటర్ రీచార్జ్ చేస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులు

సాక్షి Tue, 30 July 2019
https://epaper.sakshi.com/c/41940401

**Objective**

To bring awareness among the local community regarding Waterways used for drinking water which are overdrawn and are used for purposes such as the cleaning of clothes and bathing.

To reduce the use of ground **water**, can increase its levels. It involves collecting, filtering and storing **rainwater** in tanks.

**Outcome**

Construction of Rain water harvesting pit.

To help people in developing regions who do not have easy access to clean and local water sources by harvesting rain water which can be used for non-potable uses.

10 Event: Free medical camp with Kamineni Hospitals Date: 31-07-2019

No. of Students: 10 No. of Faculty: 100

Location: VRSEC Auditorium







వైద్య శిబిరంలో అధ్యాపకులు

**వీఆర్ సిద్ధార్థలో వైద్య శిబిరం**

కానూరు (పెనమలూరు రూరల్), జూలై 31 : వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో కామినేని హాస్పిటల్స్, స్కై హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అధ్యాపకులకు గుండె, కంటి, షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఏ.వి. రత్న ప్రసాద్, వైద్యులు శివ ప్రసాద్, కల్యాణ్, నరసింహారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 01 August https://epaper

**Objective**

To convey importance of general health check up in collaboration Kamineni Hospitals and association with Sky health foundation -- all people should have periodic and thorough health examinations as part of routine primary care.

**Outcome**

Small steps towards welfare of Staff

11 Event: Donation of Rs. 26,700.00 to Cancer Patient Date: 02-08-2019
No. of Students: 10 No. of Faculty: 02
Location: Principal Chamber, VRSEC




ఈనాడు
epaper.eenadu.net

## క్యాన్సర్ బాధితురాలికి విద్యార్థుల చేయూత

**కానూరు, న్యూస్‌టుడే** : క్యాన్సర్‌తో బాధపడుతున్న సాంకేతిక విద్యార్థిని శాంతిప్రియకు వీఆర్‌సిద్ధార్థ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు చేయూత అందించారు. శుక్రవారం ఉదయం ఎన్‌ఎస్‌ఎస్ విదార్థులు సేకరించిన మొత్తం 26,700 రూపాయలను చెక్కు రూపంలో ఆమె తండ్రి నంది శ్రీనివాస్‌కు ప్రిన్సిపల్ ఏ.వి.రత్నప్రసాదు అందచేశారు. శాంతిప్రియ రక్త క్యాన్సర్‌తో బాధపడుతుందని ఆమె వైద్యానికి దాదాపుగా 20 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పటంతో వారు వీఆర్‌సిద్ధార్థ ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు ఈ మొత్తాన్ని ఆమె వైద్యానికి అందచేశారు. కార్యక్రమంలో కళాశాల డీన్ బావినేని పాండురంగారావు, ఎన్‌ఎస్‌ఎస్ బాధ్యులు కొల్లాన రేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Date : 03/08/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 01

**Objective**
To provide economical support to the needy
**Outcome**
Helping hand to the student suffering with cancer

12 Event: Donation of Books at S.V.B. High School Date:08 -08-2019
No. of Students: 10 No. of Faculty: 01
Location: Benz Circle








పుస్తకాలు, పెన్నులు అందుకున్న విద్యార్థులు

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేత

కానూరు (పెనమలూరు రూరల్), ఆగస్టు 8 : వీఆర్ సిద్ధార్థ కళాశాలలోని ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు బెంజిసర్కిల్ లోని ఎస్వీబీ హైస్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ అందించారు. గురువారం పాఠశాలను సందర్శించిన వలంటీర్లు విద్యార్థులతో ముచ్చటించి వీటిని అందజేశారు. కళాశాలలోని ఏకోక్లబ్ ద్వారా సేకరించిన పాత పుస్తకాలు, పేపర్లను విక్రయించి ఆ సొమ్ముతో వీటిని అందించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర తెలిపారు.

ఈనాడు
epaper.eenadu.net



బాలుడికి పుస్తకాలను అందజేస్తున్న కళాశాల విద్యార్థినులు

## బాలలకు పుస్తకాలు పంపిణీ

**పటమట, న్యూస్‌టుడే:** వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బెంజిసర్కిల్ సమీపంలో చైల్డ్ ఎయిడ్ ప్రాజెక్టు వారిచే నిర్వహిస్తున్న ఎస్వీబీ స్కూల్‌ను గురువారం సందర్శించారు. కళాశాలలో ఎకో క్లబ్ ద్వారా సేకరించిన పాతపుస్తకాలు, పేపర్లను విక్రయించగా వచ్చిన డబ్బులతో పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు కొనుగోలు చేసి అనాథ బాలలకు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కొల్లా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Date : 09/08/2019 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, VIJAYAWADA EAST ) PageNo : Page 01

**Objective**

To render assistance to less privileged children for education, care to establish social welfare

**Outcome**

Donation of Books.

13 Event: Swachh Bharat Date:10 -08-2019

No. of Students: 30 No. of Faculty: 10

Location: VRSEC







వీఆర్ సిద్ధార్థలో
స్వచ్ఛభారత్

చిత్తు కాగితాలు తొలగిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

కానూరు (పెనమలూరు రూరల్), **ఆగస్టు 10** : వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్వచ్ఛభారత్ నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఉన్న కాగితాలు, ప్లాస్టిక్ కవర్లను తొలగించి శుభ్రం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్రలు పర్యవేక్షించారు.

ఆంధ్రజ్యోతి Sun, 11 August 201
https://epaper.andl

**Objective**

The campaign of clean India movement is the biggest step taken ever as a cleanliness drive till date. To remove the plastic waste.

To make people aware of healthy sanitation practices by bringing behavioral changes in people.

To completely start the scientific processing, disposals reuse and recycling the Municipal Solid Waste.

**Outcome**

Student participation in cleaning New Block surroundings at VRSEC.

14 Event: Donation of Provisions in Orphanage home Date:12 -08-2019

No. of Students: 20 No. of Faculty: 01

Location: Annamma Voluntari Service Organisation, Ibrahimpatnam





ఈనాడు
epaper.eenadu.net

# పెద్ద మనసు చాటారు



విద్యార్థులతో వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

**ఇబ్రహీంపట్నం,న్యూస్‌టుడే:** దివ్యాంగుల్లో తెలివితేటలు ఎక్కువగా ఉంటాయని, వాటిని ఉపయోగించుకొని అన్నమ్మ దివ్యాంగ విద్యార్థులు చదువులో, ఆటల్లో తమ ప్రత్యేకత చాటుకోవాలని విజయవాడ వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ విద్యార్థులు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ బృంద సభ్యులు ఇబ్రహీంపట్నంలోని అన్నమ్మ దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు దుస్తులు, ఆట వస్తువులు, మిఠాయిలను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకురాలు వసంతకుమారి, ఉపాధ్యాయులు కరుణకుమారి, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

Date : 13/08/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, MYLAVARAM ) PageNo : Page 01

**Objective**

Remembering National pledge

"I shall give my parents, teachers and all elders respect and treat everyone with courtesy.
To my country and my people, I pledge my devotion.
In their well-being and prosperity alone, lies my happiness"

**Outcome**

Small step towards happiness among orphans.

15 Event: Awareness Rally on the occasion of 'Organ Donation day'

No. of Students: 200 Date:13 -08-2019 No. of Faculty: 20

Location: VRSEC to Kamaiahthopu








A rally being taken out to create awareness on organ donation in Vijayawada on Tuesday

**Hans India**

# Rally taken out to create awareness on organ donation

**PNS ■ VIJAYAWADA**

The NSS unit of VR Siddhartha Engineering College in association with Karuna Eye Bank on Tuesday took out a rally to mark the Organ Donation Day from the college campus to Kamayathopu Centre in order to create awareness among the people on the importance of organ donation.

Alumni Manvar Sharif, Chief Technology Officer at Enblex Softex Technologies Private Limited, flagged off the rally with principal Dr AV Ratna Prasad. Speaking on the occasion, Karuna Eye Bank founder Dara Karuna Sree stated that every day precious lives were being lost due to scarcity of organs and the situation was more acute in this region where people struggle with chronic diseases without even being aware of the magnitude of their condition.

**As per the national guidelines, anyone can be an organ donor irrespective of age, caste, religion or community**

"As per the national guidelines, anyone can be an organ donor irrespective of age, caste, religion or community. Organ Donation Day urges people of all communities to come forth and donate organs to save precious lives. One single organ and tissue donor can save or improve the lives of more than eight people, helping to restore eyesight, damaged tissues or vital functions. There is no cost to a donor's family for donating organs and tissues", she said.

# అవయవదానంతో మరొకరికి పునర్జన్మ

కానూరు (పెనమలూరు రూరల్), ఆగస్టు 13: అవయవదానంతో మరొకరికి పునర్జన్మను ప్రసాదించవచ్చని వీఆర్ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రత్నప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా మంగళవారం వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కరుణ ఐ బ్యాంకు వారితో కలిసి కళాశాల నుంచి కామయ్యతోపు వరకు అవగాహన ర్యాలీ చేశారు. ప్రజల్లో అవయవదానంపై అవగాహన లేకపోవడంతో కొద్ది మంది మాత్రమే చనిపోయాక అవయవాలను వేరే వ్యక్తులకు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని రత్నప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో కరుణ ఐ బ్యాంకు చైర్మన్ దారా కరుణ శ్రీ, కళాశాల డీన్ బి.పాండురంగారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర, అధ్యాపకులు వెంకట్రావ్, మౌనిక, శ్రీ లక్ష్మి పాల్గొన్నారు.



ఉయ్యూరులో అవయవదానం చేస్తామని పత్రాలపై సంతకాలు చేసిన ఇన్నర్‌వీల్‌క్లబ్ అధ్యక్షురాలు, సభ్యులు

### అవయదానం పుణ్యకార్యం

ఉయ్యూరు: మరణానంతరం దేహంలోని అవయవాలు దానంచేయడం పుణ్యమని రోటరీక్లబ్ కౌన్సిలర్ జి.వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు నర్రా సుధారాణి ఆధ్వర్యంలో రామకృష్ణ రిక్రియేషన్‌క్లబ్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో సుధారాణి, ఆమె భర్త రామకృష్ణ, మరో ఐదుగురు అవయవదాన అంగీకార పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీక్లబ్ కౌన్సిలర్ జి.వెంకటేశ్వరరావు విచ్చేశారు. సుధారాణి దంపతులు అవయదానానికి ముందుకు రావడం అభినందనీయమని ఆయన కొనియాడారు. మరణానంతరం శరీరాన్ని దహనం లేదా పూడ్చడం చేస్తున్నారని దీంతో దేహంలోని అవయవాలు అవసరమైన వారికి ఉపయోగపడకుండా వృథా అవుతున్నాయని సుధారాణి అన్నారు.



అవయవదానంపై అవగాహన ర్యాలీ చేస్తున్న వీఆర్ సిద్ధార్థ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

అవయవదానంపై డాక్టర్ భవన్‌చంద్ అవగాహన కల్పించారు. ఉప్పాల రాంప్రసాద్, ఉప్పాల పద్మ, ఎ.రాణి, యు.రంగాబాయ్, దుర్గాభవాని అవయవదాన పత్రాలపై సంతకాలు చేశారు.

రోటరీక్లబ్ అధ్యక్షుడు వి.కోటిరెడ్డి, జిల్లా అసిస్టెంట్ గవర్నర్ సంపత్‌కుమార్, ఇన్నర్‌వీల్‌క్లబ్ కార్యదర్శి రమాదేవి, కొండలు తదితరులు పాల్గొని అవయవదానం అంగీకార పత్రాలిచ్చిన వారిని అభినందించారు.

ఆంధ్రజ్యోతి Wed, 14 August 2019
https://epaper.andhrajyothy.com/c/42455750

# అవయవ దానంతో మరొకరికి జీవితం

సీఓఓ వెంకటేశ్వరరావు

ఉయ్యూరు: అవయవ దానం అంటే మరొకరికి జీవితం అందించడమే అని కేసీపీ సీఓఓ జి.వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పట్టణంలోని రోటరీ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించారు. ఏడుగురు వారు మరణానంతరం అవయవాలు దానం చేయడానికి ముందుకు రాగా సీఓఓ వెంకటేశ్వరరావు వారికి అంగీకార సర్టిఫికెట్లను అందించారు. సీఓఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఎంతో మంది అవయవాలు దొరక్క మరణిస్తున్నారన్నారు. అవయవ దానంపై సరైన అవగాహన లేక ప్రజలు ముందుకు రావడం లేదన్నారు. మనం మరణించిన తరువాత మన అవయవాలు వేరొకరికి ఉపయోగపడతాయని, మనం చేసే ఈ ఆలోచన వల్ల ఒక నిండు జీవితం కాపాడగలుగుతామని సూచించారు. ప్రజలందరూ చైతన్యవంతులై అవయవ దానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. అవయవ దానానికి ముందుకు వచ్చిన



అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న సీఓఓ

ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఎన్.సుధారాణి, నర్సారావు దంపతులు, రామ్‌ప్రసాద్, పద్మ దంపతులు, ఎ.రాణి, యు.రంగాభాయ్, కనకదుర్గలను సీఓఓ అభినందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎలికారెడ్డి కోటిరెడ్డి, డాక్టర్ భువన్‌చంద్, అసిస్టెంట్ గవర్నర్ సంపత్‌కుమార్, ప్రతినిధులు చొప్పరపు కొండలు తదితరులు పాల్గొన్నారు.

### అవయవ దానం చేయండి

కానూరు(పెనమలూరు): అవయవ దానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, అవయవ దానం చేయటం మహత్తర అవకాశంగా భావించాలని సాఫ్టానిక్స్ టెక్నాలజీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, సిద్ధార్థ పూర్వ విద్యార్థి మన్వర్ షరీఫ్ అన్నారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవయవ దిన దినోత్సవం సందర్భంగా కాలేజీ నుంచి కామయ్యతోపు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అవయవ దానాలు చేయటం వలన ఇతరులకు ప్రాణాలు కాపాడవచ్చన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన వారి అవయవాలు చట్ట ప్రకారం దానం చేయవచ్చని వివరించారు. సంపాదన కోసం అవయవ దానం చేయటం చట్ట ప్రకారం నేరమని తెలిపారు. ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో కరుణ ఐ బ్యాంక్ చైర్మన్ దారా కరుణశ్రీ, డీన్ పాండురంగారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 14 August 2019
https://epaper.sakshi.com/c/42455673

**Objective**

Organ donation day awareness rally to enlighten students and people to become donor that can save precious lives.

**Outcome**

One single organ and tissue donor can save or improve the lives of more than eight people.

There is no cost to the donor family for donating organs or tissues.

16 Event: Raksha bhandan and Independence day celebrations

No. of Students: 20 Date:15 -08-2019 No. of Faculty: 2

Location: Gunadala









ఈనాడు
epaper.eenadu.net

ఆపిల్ స్వచ్ఛంద సేవా సంస్థ పిల్లలతో వీఆర్ సిద్ధార్థ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు

Date : 16/08/2019 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, VIJAYAWADA EAST ) PageNo : Page 01



విద్యార్థులకు ఆటల పోటీలు

గుణదల: స్థానిక గంగిరెద్దుల దిబ్బ కొండ ప్రాంతంలోని యాపిల్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ, రాఖీ వేడుకలు ఘనంగా జరిగాయి. వీఆర్ సిద్ధార్థ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అనాథ పిల్లలకు రాఖీలు కట్టారు. అనంతరం జాతీయ జెండాను ఎగుర వేసి చిన్నారులకు మిఠాయిలు పంచారు. పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఆంధ్ర లయోల

సాక్షి Fri, 16 August 2019
కానూరు(పెనమలూరు): కానూరులో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో ఈ సందర్భంగా 2కే పరుగు నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ రత్నప్రసాద్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. భారత దేశం ఐక్యత, సమగ్రత, భద్రత అందరు కాపాడాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కొల్లా నరేంద్ర, ఫస్టియర్ ఇన్‌చార్జి రత్నాకర్ పాల్గొన్నారు.

సాక్షి Fri, 01 November 2019
https://epaper.sakshi.com/c/45239769



ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధ్యాపకులు

## వీఆర్ సిద్ధార్థలో జాతీయ ఐక్యతా దినోత్సవం

**కానూరు (పెనమలూరు రూరల్), అక్టోబరు 31**: జాతీయ ఐక్యతా దినోత్సవం, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని గురువారం వీఆర్ సిద్ధార్థ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. కళాశాల నుంచి తాడిగడప వరకు 2కె పరుగును నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ.వి. రత్న ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర, అధ్యాపకులు రత్నాకర్, వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు

ఆంధ్రజ్యోతి ABN Fri, 01 November 2019
https://epaper.andhrajyothy.com/c/45239634

47

Event: Vigilance Awareness Week | Date: 01-11-2019
No. of Students: 400 | No. of Faculty: 100
Location: Vrsec








# సమాజానికి అవినీతి ప్రమాదకరం

## ఏసీబీ డైరెక్టర్ జనరల్ కుమార విశ్వజిత్



మాట్లాడుతున్న కుమార విశ్వజిత్

పెనమలూరు: అవినీతి సమాజానికి చాలా ప్రమాదమని, దీనిని రూపు మాపటానికి ప్రజలు చైతన్యవంతులు కావాలని ఏసీబీ డైరెక్టర్ జనరల్ కుమార విశ్వజిత్ అన్నారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్‌కాలేజీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజిలెన్స్‌పై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ రత్నప్రసాద్ అధ్యక్షత వహించారు. విశ్వజిత్ మాట్లాడుతూ అవినీతి క్యాన్సర్ వంటిదని, దానిని ప్రాథమిక దశలోనే రూపుమాపాలని, దీనికి విద్యార్థుల సహకారం అవసరమన్నారు. ఉద్యోగుల్లో విలాసవంతమైన జీవితానికి అలవాటు పడటంతోనే అవినీతి పెరిగిందని, దీనిపై సమాజంలో అందరూ దృష్టి పెట్టి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఏసీబీ, సీబీఐ, లోక్‌పాల్, లోకాయుక్తా విధులను వివరించారు. అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ శంఖాబ్రాత్రబగ్చి మాట్లాడుతూ విద్యార్థులు సైనికుల్లా మారటానికి ఇటువంటి అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఒక సర్వేలో 176 దేశాలలో భారతదేశం 78వ స్థానంలో ఉందన్నారు. సమాజాన్ని విద్యార్థులే ప్రక్షాళన చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏసీబీ చీఫ్ లీగల్ ఎడ్వయిజర్ వెంగయ్య పాల్గొన్నారు.

సాక్షి
Sat, 02 November 2019
https://epaper.sakshi.com/c/45284523

48 Event: Tree Plantation Date: 10-11-2019

No. of Students: 40 No. of Faculty: 02

Location: Chinaogirala






# 'One student-one plant' drive organised

HANS NEWS SERVICE

**Vijayawada:** As a part of the programme 'One Student - One Plant,' the NSS Unit members of Velagapudi Ramakrishna Siddhartha Engineering College took up the plantation drive in Chinaogirala village near Vuyyuru on Sunday.

This village is one of the five adopted villages under Unnat Bharat Abhiyan by the college. The NSS volunteers planted 200 plants on roadside which protects the villagers from sun radiation. The plantation was held under the guidance of the college NSS Programme Officer Dr Kolla Narendra.

The NSS volunteers participated in the plantation drive with great enthusiasm.




NSS wing of Siddhartha Engineering College participating in plantation drive on Sunday

THE HANS INDIA Mon, 11 November 2019 https://epaper.thehansindia.com/c/45594576

# మొక్కలు నాటిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

**ఉయ్యూరు, నవంబరు 10 :** చినఓగిరాలలో ఆదివారం విజయవాడ సిద్దార్థా ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు మొక్కలు నాటారు. విచక్షణారహితంగా చెట్లు నరికివేయడం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతిని, పర్యావరణానిక ముప్పు ఏర్పడుతున్నందున ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని గ్రామంలో ప్రచారం చేశారు. ఒక విద్యార్థి ఒక మొక్క అన్న నినాదంతో గ్రామాల్లో మొక్కలు నాటుతున్నట్టు ప్రోగ్రాం ఆఫీసర్ కె.నరేంద్ర పేర్కొన్నారు.




మొక్కలు నాటుతున్న సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

ఆంధ్రజ్యోతి ABN Mon, 11 November 2019 https://epaper.andhrajyothy.com/c/45594366

49 Event: Plastic Awareness Campaign Date: 12-11-2019

No. of Students: 40 No. of Faculty: 02

Location: Chinaogirala









సిద్ధార్థ అకాడమి
SIDDHARTHA
PLASTIC WAS
Eradicate P
UNNAT BHARAT ABHIYA
(UBA)

# Plastic Waste-free Campaign launched



Siddhartha Engineering College NSS unit members distributing cloth bags to people at Chinaogirala village on Tuesday

Hans News Service

**Vijayawada:** In order to contribute to protection of nature from harmful plastics, the NSS unit of Siddhartha Engineering College has taken an initiative of 'Plastic Waste-free Campaign' on the college premises, at government schools, markets and adopted villages under Unnat Bharat Abhiyan (UBA) on Tuesday.

The NSS Unit members organised an awareness rally at 'Chinaogirala' (one of the adopted villages under UBA) village near Vuyyuru to create awareness among the people on the hazards of single-use plastic on environment and health of human beings and animals and to motivate them towards the use of paper or fabric (cotton or jute) bags in place of plastics, and distributed cloth bags to them. Also, it was attempted to spread the awareness on proper disposal of plastic waste to facilitate its recycling or conversion into energy at waste-to-energy plants.

Dr Kolla Narendra, NSS Programme Officer and NSS unit members and others participated in the programme.

THE HANS INDIA Wed, 13 November 2019
https://epaper.thehansindia.com/c/45666769

50 Event: National Integration Day Date: 19-11-2019

No. of Students: 140 No. of Faculty: 10

Location: EEE Seminar Hall, VRSEC










# VRSE College observes National Integration Day




**Prof MC Das addressing the students at the National Integration Day celebrations in Vijayawada on Tuesday**

HANS NEWS SERVICE

**Vijayawada:** The youth welfare department in association with NSS unit of VR Siddhartha Engineering College organised a seminar to mark National Integration Day on the college premises on Tuesday.

The chief guest of the seminar was noted management consultant Prof MC Das.

Addressing the gathering, he said that national integration indicates the feeling of common identity amongst the people of country even after being from different races, cultures, religions or regions in order to build a strong and developed nation. It promotes the unity in diversity and feeling of oneness amongst people to a great level, he said.

Jhansi Lakshmi, Deputy Collector said the birth anniversary of the first woman prime minister of India, Indira Gandhi is being celebrated to enhance love and unity among people across India.

Prof Narasimham, Head of the Department, EEE, M Venkata Rao, Mathematics Department, Sai Babu of youth welfare department, Dr K Narendra, NSS Programme Officer and students were present.

THE HANS INDIA Wed, 20 November 2019
https://epaper.thehansindia.com/c/45937003

51 Event: Constitution Day Date: 26-11-2019

No. of Students: 140 No. of Faculty: 10

Location: EEE Seminar Hall, VRSEC









# రాజ్యాంగంపై అవగాహన ఉండాలి

**వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో..**

వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో సిద్ధార్థ న్యాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కోనేరు అనురాధ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి నరసింహం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర, వెంకట్రావ్, రమాదేవి, మౌనిక పాల్గొన్నారు.

కేసీపీ సిద్ధార్థ ఆదర్శ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ వీరపనేని శశికళ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీహరి పాల్గొన్నారు.

కొబ్బరితోట, వీరమ్మతల్లి అంగన్‌వాడీ కేంద్రాల వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దీప్తి, అంగన్‌వాడీ వర్కర్ ఉమామహేశ్వరి, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

**అంబేడ్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి**

**కంకిపాడు:** రాజ్యాంగ రూపకర్త అంబేడ్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మొవ్వల అన్వేష్ అన్నారు. స్థానిక మండేపూడి నాగభూషణ్ రెడ్డి భవన్‌లో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక లా




వీఆర్ సిద్ధార్థలో ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు

ఆంధ్రజ్యోతి ABN Wed, 27 November 2019 https://epaper.andhrajyothy.com/c/46197218

ఈనాడు
epaper.eenadu.net

**కానూరు, న్యూస్‌టుడే:** స్థానిక వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ నేతృత్వంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ట్రిపుల్ఈ విభాగాధిపతి నరసింహం, కోనేరు అనురాధలు మాట్లాడారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ బాధ్యుడు కొల్లా నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

Date : 27/11/2019 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, PENAMALURU ) PageNo : 01

52 Event: Aids awareness rally Date: 01-12-2019

No. of Students: 140 No. of Faculty: 10

Location: VRSEC to Tadigadapa




# VR Siddhartha College holds AIDS rally

HANS NEWS SERVICE

**Vijayawada:** The NSS Unit of VR Siddhartha Engineering College has organised a rally to mark World AIDS Day from the college campus to Tadigadapa to create awareness in among the people on AIDS.

Dr AV Ratna Prasad, college principal flagged off the rally and said that despite the government's continuous effort to spread awareness about AIDS and HIV, more youths in India are contracting the disease as compared to people from other age groups.

He said that World AIDS Day is symbolically a call to enhance social protection mechanism for people with HIV and alert governments in framing unbiased policies for vulnerable population so that they enjoy equal status in the society. UN-AIDS and numerous social welfare organization are constantly striving and taking initiatives on AIDS awareness and to reach both urban and rural areas. Like every year, the theme of this year's World AIDS Day is 'Communities make the difference'.



NSS Unit of Siddhartha Engineering College taking part in a rally to mark the World AIDS Day on Sunday

According to reports, out of all the States in India, Andhra Pradesh is in the second position in which there are victims of AIDS, in AP this number is more in East Godavari, Guntur and Krishna districts.

Heads of various departments, staff, members, NSS Volunteers and students participated. Dr K Narendra, NSS programme officer are monitoring the programme.

THE HANS INDIA Mon, 02 December 2019 https://epaper.thehansindia.com/c/46398680

53 Event: Dental Checkup and awareness Camp Date: 03-12-2019

No. of Students: 140 No. of Faculty: 10

Location: ZPH School, Tadigadapa






# Dental check-up camp organised

HANS NEWS SERVICE

**Vijayawada:** The NSS unit of VR Siddhartha Engineering College has organised a free dental check-up and awareness camp at ZPH School, Tadigadapa in association with Government Dental Hospital, Vijayawada on Tuesday.

A team of senior specialists, dental surgeons and paramedical staff carried out a comprehensive dental check-up on students of Class I to X.

The camp was initiated with dental awareness talk, educating the students about common dental ailments, especially stressing on tooth decay and gum diseases and measures to prevent from them. The students were highlighted about the eating patterns and food choices which cause tooth decay. The surgeons also highlighted about the possible formation of harmful acid which develops when bacteria (plaque) get in contact with sugar in the mouth which ultimately results in tooth decay. The students got ample opportunities to interact with the dental surgeons to enquire and gain knowledge concerning oral diseases. On completion of the dental check-up, each student was given toothpaste, toothbrush, patient card, a report summary of the diagnosed problem and the recommended dental treatment plan. The school HM Annapurna Rani thanked the dental surgeon.

Dr Narendra Dev, paramedical staff and NSS Dr Kolla Narendra, NSS programme officer and others were part of the camp.




Students of ZPH School, Tadigadapa at dental camp on Tuesday

THE HANS INDIA Wed, 04 December 2019 https://epaper.thehansindia.com/c/46473753

54 Event: National Energy Savings Day Date: 14-12-2019

No. of Students: 300 No. of Faculty: 10

Location: Indira Gandhi Municipal Stadium, VRSEC, Chodavaram









# విద్యుత్ ఆదాపై అవగాహన అవసరం




ర్యాలీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

**కానూరు (పెనమలూరు), డిసెంబరు 14:** విద్యుత్ ఆదాపై అందరూ అవగాహన కలిగి ఉండాలని వీఆర్ సిద్ధార్థ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ర్యాలీ చేశారు. జాతీయ శక్తి దినోత్సవం సందర్భంగా శనివారం కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ బందరు రోడ్డు మీదుగా తాడిగడప వరకు కొనసాగింది. ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేస్తే రెండు యూనిట్ల విద్యుత్ ఆదా చేసినట్లేనని, అవసరం లేనపుడు ఫ్యాన్, లైట్లు ఆపేసి వనరులను ఆదా చేయాలని విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Sun, 15 December 2019
https://epaper.andhrajyothy.com/c/46872665

55 Event: Potti Sreeramulu Jayanthi Date: 15-12-2019

No. of Students: 100 No. of Faculty: 10

Location: Chodavaram




ఈనాడు
epaper.eenadu.net

చోడవరంలో కార్యదర్శి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

Date : 16/12/2019 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 01

56 Event: Blankets and Food Distribution Date: 31-12-2019

No. of Students: 10 No. of Faculty: 01

Location: Benz Circle, Bus Stand and Railway Station





ఈనాడు
epaper.eenadu.net

కానూరు : పంపిణీ చేసే సామగ్రితో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

వీఆర్ సిద్ధార్థ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తెల్లవారు జామున బస్టాండు, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో ఉన్న వృద్ధులకు వస్తువులను అందజేశారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ బాధ్యుడు కొల్లా నరేంద్ర పర్యవేక్షించారు.

Date : 02/01/2020 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 02

57 Event: Awareness Program on RII Act | Date: 04-01-2020

No. of Students: 100 | No. of Faculty: 10

Location: VRSEC




epaper.eenadu.net

## స.హ చట్టంపై అవగాహన పెంచుకోవాలి

**కానూరు, న్యూస్‌టుడే:** స.హ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ప్రముఖ జర్నలిస్టు వల్లభనేని సత్యనారాయణ అన్నారు. శనివారం వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఈ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా నిజాలను వెలికితీయవచ్చన్నారు. ప్రిన్సిపల్ రత్నప్రసాదు, ఎన్ఎస్ఎస్ బాధ్యులు కొల్లా నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

Date : 05/01/2020 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 01

58 Event: Sanitary Napkins Distribution and Awareness Program Date: 07-01-2020
No. of Students: 10 No. of Faculty: 02
Location: ZPH School, Patamata




## విద్యార్థినిలకు శానిటరీ నాప్కిన్స్




కానూరు (పెనమలూరు), జనవరి 7: వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన మంగళవారం పటమట హైస్కూల్‌లోని విద్యార్థినిలకు శానిటరీ న్యాప్‌కిన్లు పంపిణీ చేశారు. పాఠశాలకు వెళ్లిన వలంటీర్లు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకురాలు వి. మధులత, ఎకో క్లబ్ కో -ఆర్డినేటర్ చాగర్లమూడి కవిత, పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Wed, 08 Jar https://epa

59 Event: Tree Plantation Date: 10-01-2020

No. of Students: 50 No. of Faculty: 10

Location: VRSEC




epaper.eenadu.net

## మొక్కల సంరక్షణ బాధ్యత చేపట్టాలి

**కానూరు, న్యూస్‌టుడే:** విద్యార్థులు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతనూ చేపట్టాలని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఏ.వి.రత్నప్రసాద్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్లోబల్ వార్మింగ్ తగ్గాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. రత్నాకర్, కొల్లా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Date : 11/01/2020 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 01

60 Event: Rangoli Competitions | Date: 11-01-2020

No. of Students: 150 | No. of Faculty: 20

Location: VRSEC



ఈనాడు
epaper.eenadu.net



తలపడుతున్న పొట్టేళ్లు




అమరావతిని రక్షించాలని విద్యార్థులు వేసిన ముగ్గులు

# ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

**కలవపాముల(ఉయ్యూరు):** మండలంలో కలవపాముల జ్యోతి పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. వీటిని సీడీసీ మాజీ ఛైర్మన్ నెరుసు సతీష్ ప్రారంభించారు. ఉయ్యూరు సీఐ నాగప్రసాద్, ఎస్ఐ దుర్గామహేశ్వరరావులు.. కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. గాలిపటాలు ఎగురవేశారు. గంగిరెద్దులు, డప్పువాయిద్యాలు, కర్ర, కత్తిసాము, కోడి, పొట్టేళ్ల పందేలు, సంప్రదాయ నృత్యాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ వంశీకృష్ణ, కరస్పాండెంట్ రమణ పాల్గొన్నారు.

**కానూరు:** సంక్రాంతిని పురస్కరించుకుని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చక్కని సందేశాత్మకమైన ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. అమరావతి రాజధాని తరలింపుపై నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో సేవ్ అమరావతి అంటూ రంగవల్లులు వేసి సృజనను చాటారు. ప్రిన్సిపల్ రత్నప్రసాద్, కొల్లా నరేంద్ర, బేబీరాణి, రత్నాకర్ పాల్గొన్నారు.

**పునాదిపాడు(కంకిపాడు గ్రామీణం).:** స్థానిక పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం పునాదిపాడు జడ్పీ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను సీఐ శివాజీరాజు ఎస్సై షరీఫ్‌లు ప్రారంభిం

Date : 12/01/2020 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 01

61 Event: National Youth Day Date: 12-01-2020

No. of Students: 50 No. of Faculty: 10

Location: VRSEC




# స్వామి వివేకానంద యువతకు ఆదర్శం




కానూరులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**కానూరు(పెనమలూరు):** స్వామి వివేకానంద ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ రత్న ప్రసాద్ అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కాలేజీ నుంచి తాడిగడప వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి అని కొనియాడారు. వివేకానంద దేశంలో ప్రజలనే కాకుండా ప్రపంచ దేశాల వారిని కూడా తన ఉపన్యాసాలతో జాగృతి చేశారని తెలిపారు. యువత ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Mon, 13 January 2020
https://epaper.sakshi.com/c/47921050

62 Event: National Girl Child Day Date: 24-01-2020

No. of Students: 10 No. of Faculty: 01

Location: VRSEC






ఈనాడు
epaper.eenadu.net

# ఆడపిల్లలను చక్కగా చదివించాలి

**కానూరు, న్యూస్‌టుడే :** ఆడపిల్లలను చక్కగా చదివిస్తే వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఎన్‌ఎస్‌ఎస్ బాధ్యులు కొల్లా నరేంద్ర అన్నారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపిల్లలను భ్రూణహత్యలు చేసే పద్ధతులను విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కమల, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

జెప్పారు. ప్రధానంగా మహిళల రక్షణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను తెలిపి మహిళా మిత్ర విధులను వివరించారు.

**ఈడుపుగల్లు (కంకిపాడు), న్యూస్‌టుడే:** హక్కులు, వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి మేరుగు విజయకుమార్, శిక్షకుడు ఫణికుమార్, సంఘ ప్రతినిధి డి.వై.బాబు, ఇన్‌ఛార్జి ప్రధనోపాధ్యాయుడు వి.ఎస్.ఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**ఉయ్యూరు, న్యూస్‌టుడే:** ఆడపిల్ల ఇంటికి అందమని, వారి పట్ల అమానుషంగా వ్యవహరించరాదని సమగ్ర శిశు అభివృద్ధి పథకం ఉయ్యూరు ప్రాజెక్టు సీడీపీవో గాయత్రిదేవి అన్నారు. స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో ఈ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం

Date : 25/01/2020 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 02

Objectives:

To spread awareness among people about all the inequalities faced by girls in the country.

To promote awareness about the right of a girl child.

To increase awareness on the importance of girl education, health and nutrition.

63 Event: National Voters Day Date: 25-01-2020

No. of Students: 100 No. of Faculty: 10

Location: VRSEC







NATIONAL VOTERS DAY
(25th JANUARY)
NSS UNIT (90214610)
VELAGAPUDI RAMAKRISHNA SIDDHARTHA ENGINEERING COLLEGE
(AUTONOMOUS), VIJAYAWADA-520007.


VELAGAPUDI RAMAKRISHNA
SIDDHARTHA ENGINEERING COLLEGE
KANURU
DEPARTMENT OF CSE -NSS
NATIONAL VOTER'S DAY
Dt:25-01-2020
AWARENESS PROGRAM ON ONLINE
VOTER ENROLLMENT

విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల నుండి తాడిగడప వరకు ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కుల మత ప్రాంతీయ భేదాలకు తావులేకుండా ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కొల్లా నరేంద్ర పర్యవేక్షించారు.(ప్ర.వి)




పెనమలూరు విఆర్ సిద్ధార్థ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహనా ర్యాలీ

Sun, 26 January 2020
epaper.prajasakti.com/c/48353444

ఈనాడు
epaper.eenadu.net

# వెల్లివిరిసిన చైతన్యం




కానూరు: ర్యాలీలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఎన్నికలలో ప్రతి ఒక్కరు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రత్నప్రసాద్ అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ బాధ్యులు కొల్లా నరేంద్ర పర్యవేక్షించారు.

Date : 26/01/2020 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 01

64 Event: Republic Day Date: 26-01-2020
No. of Students: 500 No. of Faculty: 100
Location: VRSEC





65 Event: Drug-de addiction Date: 29-01-2020

No. of Students: 07 No. of Faculty: 01

Location: LBRCE, Mylavaram





66

Event: Swachh Bharat | Date: 02-02-2020

No. of Students: 07 | No. of Faculty: 01

Location: VRSEC





ఈనాడు
epaper.eenadu.net

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**కానూరు, న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఏవీ రత్నప్రసాదు అన్నారు. ఆదివారం కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వారంలో ఒక రోజైనా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ బాధ్యుడు కొల్లా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

Date : 03/02/2020 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 01

67 Event: World Cancer Day | Date: 04-02-2020

No. of Students: 160 | No. of Faculty: 02

Location: VRSEC






ఈనాడు
epaper.eenadu.net

# క్యాన్సర్‌పై అవగాహన అవసరం



ప్రదర్శనలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**కానూరు, న్యూస్‌టుడే :** క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి కనీస అవగాహన ఉండాలని వీఆర్ సిద్ధార్థ ప్రిన్సిపల్ ఏవీ రత్నప్రసాదు అన్నారు. మంగళవారం క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో జరుగుతున్న ప్రదర్శనకు కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తరలి వెళ్లారు. ఎన్ఎస్ఎస్ బాధ్యుడు కొల్లా నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 05/02/2020 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, PENAMALURU ) PageNo : 01

# తొలిదశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే చికిత్స సులభం

## ఏపిఐఐసి చైర్‌పర్సన్ ఆర్‌కె రోజా
## వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా
## 3కె వాకథాన్-పింక్ ర్యాలీ



వాలంటీర్లతో కలిసి ర్యాలీలో పాల్గొన్న రోజా

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్**

క్యాన్సర్ వ్యాధి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అందులో భాగంగానే క్యాన్సర్ చికిత్సను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువచ్చిందని ఏపిఐఐసి చైర్‌పర్సన్ ఆర్‌కె.రోజా అన్నారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్, ఎన్ఆర్ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సంయుక్తంగా నిర్వహించిన 3కె వాకథాన్‌ను ఆమె ప్రారంభించారు. క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన పెంపొందించడం కోసం నగరంలోని ఇందిరాగాంధీ స్టేడియం వద్ద మంగళవారం జరిగిన ఈ వాకథాన్‌లో వందలాది మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోజాతో పాటు రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో అన్నం మల్లిఖార్జున ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. క్యాన్సర్ వ్యాధిని తొలిదశలోనే గుర్తించడం పట్ల మహిళలకు అవగాహన కల్పించడం కోసం 'నైలా' పేరిట అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాన్ని రోజా ప్రారంభించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ మనదేశంలో ప్రతి ఏటా లక్షలాది మంది మహిళలు క్యాన్సర్ బారిన పడుతున్నారని అన్నారు. వ్యాధి పట్ల అవగాహన లేకపోవడం, ఆలస్యంగా గుర్తించడం, సకాలంలో చికిత్స తీసుకోకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. క్యాన్సర్ వ్యాధిని తొలిదశలోనే గుర్తిస్తే సులభంగా కోలుకోవచ్చని పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల మహిళలకు అవగాహన కల్పించడం కోసం అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ ఉద్యమ రూపంలో చేపట్టిన 'నైలా' అభినందనీయమని రోజా కొనియాడారు. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ మల్లాది విష్ణు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్న అమెరికన్ ఆంకాలజీ బాటలోనే మరిన్ని సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో అన్నం మల్లిఖార్జున మాట్లాడుతూ భారతీయ మహిళలకు సంబంధించి 2018లో 5.8 లక్షల క్యాన్సర్ కేసులు నమోదయ్యాయని, వీరిలో 10 శాతం కంటే తక్కువ మందికి వంశపారంపర్యంగా క్యాన్సర్ వ్యాధి సంక్రమిస్తోందని విశ్లేషించారు. క్యాన్సర్ వ్యాధి పట్ల అన్ని వర్గాల వారికీ, మరీ ముఖ్యంగా మహిళల్లో అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాధి పట్ల పూర్తి అవగాహన ఉంటే ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునాతన చికిత్సల ద్వారా క్యాన్సర్‌పై విజయం సాధించవచ్చని డాక్టర్ మల్లికార్జున అన్నారు. ఎన్ఆర్ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రెసిడెంట్ డాక్టర్ నిమ్మగడ్డ ఉపేంద్రనాథ్ మాట్లాడుతూ 'నైలా' ఉద్యమంలో భాగంగా క్యాన్సర్ వ్యాధి పట్ల మహిళలకు అవగాహన కల్పించేందుకు అక్టోబరు నాటికి 2020 మంది వాలంటీర్లను సిద్ధం చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ టీఎస్సార్ మూర్తి, ఎన్ఆర్ఐ అకాడమీ ట్రెజరర్ డాక్టర్ అక్కినేని మణి, బొమ్మిడాల క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ బయ్యా శ్రీనివాసరావు, అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.సుబ్బారావు, రీజనల్ డైరెక్టర్ మహేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ర్యాలీలో సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు**

**పెనమలూరు :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నగరంలో నిర్వహించిన ర్యాలీలో పెనమలూరు మండలంలో కానూరులోని వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. సిద్ధార్థ కళాశాలకు చెందిన 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కొల్లా నరేంద్ర తెలిపారు. (ప్రజా)

ప్రజాశక్తి విజయవాడ
Wed, 05 February 2020
epaper.prajasakti.com/c/48677297

68 Event: Sports Goods Distribution Date: 12-02-2020

No. of Students: 10 No. of Faculty: 01

Location: Metro Politian Mission Children Home, Madalavarigudem






ఈనాడు
epaper.eenadu.net

# ఎన్ఎస్ఎస్ విద్యార్థుల చేయూత




క్రికెట్ కిట్లు అందజేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**కానూరు, న్యూస్‌టుడే :** స్థానిక వీఆర్‌సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పలువురు విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేసి స్ఫూర్తిగా నిలిచారు. బుధవారం ఉదయం చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించి అక్కడున్న విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ బాధ్యులు కొల్లా నరేంద్ర పర్యవేక్షించారు.

Date : 13/02/2020 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, PENAMALURU ) PageNo : 01

69 Event: Guinness Record (Red cross) Date: 15-02-2020

No. of Students: 700 No. of Faculty: 10

Location: Loyola College, Vijayawada



70 Event: Swachh Bharat Date: 16-02-2020

No. of Students: 12 No. of Faculty: 01

Location: Anjaneya Swamy Temple, Ganguru





ఈనాడు
epaper.eenadu.net

## ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల 'స్వచ్ఛ భారత్'

**కానూరు, న్యూస్‌టుడే:** స్థానిక వీఆర్ సిద్ధార్థ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఆదివారం కానూరు, గంగూరు గ్రామాల్లో పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ బాధ్యుడు కొల్లా నరేంద్ర పర్యవేక్షించారు.

శుభ్రం చేస్తున్న విద్యార్థులు

Date : 17/02/2020 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, PENAMALURU ) PageNo : 01

71 Event: Sivaratri Festival Date: 20,21-02-2020

No. of Students: 60 No. of Faculty: 01

Location: Yenamalakuduru







ఈనాడు

epaper.eenadu.net

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు

**కానూరు, న్యూస్‌టుడే :** స్థానిక వీఆర్‌సిద్ధార్థ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు యనమలకుదురు ఆలయంలో వాలంటీర్లుగా సేవలందించటానికి శుక్రవారం ఉదయం తరలి వెళ్లారు.

Date : 22/02/2020 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 01

72 Event: Plastic awareness rally, Distribution of cloth bags Date: 22-02-2020

No. of Students: 100 No. of Faculty: 10

Location: Kanuru








# ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు




ర్యాలీ చేస్తున్న వీఆర్ సిద్ధార్థ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

**కానూరు (పెనమలూరు), ఫిబ్రవరి 22:** ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందంటూ వీఆర్ సిద్ధార్థ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శనివారం అవ గాహన ర్యాలీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రత్నప్రసాద్ ర్యాలీని ప్రారంభించారు. కళాశాల నుంచి బందరు రోడ్డు మీదుగా తాడిగడప వరకు ర్యాలీ కొనసాగింది. ప్లాస్టిక్ కవర్లు వద్దు ..క్లాత్ సంచులు ముద్దు, ప్లాస్టిక్ వినియోగాన్ని మానేద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ నినదించారు. కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత చిన ఓగిరాలగా మారుద్దాం

**చిన ఓగిరాల(ఉయ్యూరు):** ప్లాస్టిక్ రహిత చిన ఓగిరాలగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థులు సహకరించాలని శనివారం

ఆంధ్రజ్యోతి ABN Sun, 23 February 2020
https://epaper.andhrajyothy.com/c/49272627

73 Event: Plastic awareness rally, Distribution of cloth bags Date: 28-02-2020

No. of Students: 20 No. of Faculty: 02

Location: Kasaranenivaripalem







# NSS, Red Cross hold awareness camp on 'plastics-free district'

HANS NEWS SERVICE

**Vijayawada:** An awareness programme was conducted by the NSS Unit and the Youth Red Cross Volunteers of Velagapudi Ramakrishna Siddhartha Engineering College at Kasaranenivari Palem on Saturday to make Krishna district a plastic-free district and Swachha Krishna.

The village is one of the adopted villages of the College under 'Unnat Bharat Abhiyan' programme sponsored by Ministry of Human Resources Development. Dr Kolla Narendra, UBA coordinator and NSS programme officer said, "While we are going out carrying a mobile with us, then why do we hesitate to carry a cloth bag which is very less in weight when compared to mobile phone?" He requested one and all to make it a habit to keep a cloth bag in vehicle.

On this occasion, the students raised slogans against use of plastic bags and carry bags and also explained their adverse impacts on environment. They also suggested people to use cloth bags and paper bags. They distributed cloth bags to people, which are sponsored by Lions Club of Vijayawnda. Also, it was attempted to spread the awareness on proper disposal of plastic waste to facilitate its recycling or conversion into energy at waste-to-energy plants.

Lions Club members Tatineni Rambabu and Vallabaneni Balaji Babu, village secretary Kiran Kumar, College Civil department Assistant Professor UV Narayana, Grama Sachivalayam employees and volunteers participated.

THE HANS INDIA Sat, 29 February 2020 https://epaper.thehansindia.com/c/49470576

74 Event: National Science Day Date: 28-02-2020

No. of Students: 12 No. of Faculty: 01

Location: ZPH School, Kanuru






75 Event: International Women's Day Date: 07-03-2020

No. of Students: 600 No. of Faculty: 10

Location: VRSEC






# 600 మందికి రక్త పరీక్షలు

కానూరు (పెనమలూరు), మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వీఆర్ సిద్ధార్థ కళాశాలలో శనివారం ఉచితంగా రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో కళాశాలకు చెందిన 600 మంది విద్యార్థినులకు పరీక్షలు చేశారు. ఎన్‌ఎస్‌ఎస్, ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో మహిళల ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ ర్యాలీ చేశారు. కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రత్న ప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.



రక్త నమూనా పరీక్షలు చేయించుకుంటున్న విద్యార్థినులు

ఆంధ్రజ్యోతి ABN Sun, 08 March 202( https://epaper.an(

76 Event: Awareness on Digital Transactions Date: 09-03-2020
No. of Students: 10 No. of Faculty: 02
Location: Kanuru








అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

## డిజిటల్ లావాదేవీలపై అవగాహన

కానూరు (పెనమలూరు), మార్చి 9: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కానూరు వీఆర్ సిద్ధార్థ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగపు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు డిజిటల్ లావాదేవీలపై కానూరులో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే, అమెజాన్ పేలతో నగదు చెల్లింపు విధానాలను వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Tue, 10 March 2020
https://epaper.andhrajyothy.com/c/49812877

## డిజిటల్ లావాదేవీల పై అవగాహన




కానూరు(పెనమలూరు): డిజిటల్ లావాదేవీలపై కానూరు గ్రామస్తులకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన కల్పించారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు సోమవారం కానూరు గ్రామంలో విస్తృతంగా పర్యటించి డిజిటల్ లావాదేవీల పై గ్రామస్తులకు వివరాలు తెలిపారు. గుగూల్‌పే, పేటీఎం, ఫోన్ పే, అమేజాన్‌పే ద్వారా సొమ్ము ఎలా బదిలీ చేయవచ్చనే విషయం వివరించారు. అలాగే బిల్లులు కూడా స్మార్టు ఫోన్ ద్వారా ఎలా చెల్లించాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 10 March 2020
https://epaper.sakshi.com/c/